


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం, 8 జూన్ 2025

8 పేజీలు


## ప్రజల్లోకి విస్తృతంగా
# 11 ఏళ్ళ మోడీ పాలన విజయాలు

**- బిజెపి శ్రేణులు తీసుకువెళ్లాలని కేంద్ర మంత్రి వర్మ పిలుపు**





**భీమవరం,మేజర్‌న్యూస్:** 2047 నాటికి భారత్‌ను పూర్తిస్థాయి వికసిత దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రధాని మోడీ పాలన సాగుతోందని,11 ఏళ్ళు మోడీ పాలనలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి చేసిన కృషి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం భీమవరంలోని కేవీస్ ఫంక్షన్‌హాల్‌లో పశ్చిమ గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన 11 సంవత్సరాల మోడీ సుపరిపాలన, సేవ, వికసిత్ భారత్, యోగా దినోత్సవం అండ్‌బలిదాన్‌దివాస్,ఎమర్జెన్సీ కార్యక్రమాలపై జరిగిన జిల్లా కార్యశాలలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని మాట్లాడారు. 2014లో ప్రారంభమైన ప్రధాని మోడీ పరిపాలన వల్ల అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా ఎదిగిందని, ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలిపిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని అన్నారు.స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి అన్నారు. దేశవ్యాప్తంగా ఈనెల 9 నుండి 11 సంవత్సరాలు మోదీ పాలనలో సాధించిన విజయాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్ళటంలో కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈనెల 9నుండి20 తేది వరకు పార్టీ ఆదేశాలకు అనుగుణంగా

- తరువాయి 2లో..

## జిల్లా , నియోజకవర్గాల
# అభివృద్ధిపై ప్రణాళికలు

**- వెంటనే సమర్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**





**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరుజిల్లాను రాష్ట్రస్థాయిలో అభివృద్ధిపథంలో నిలిపేవిధంగా ఏలూరు జిల్లా మరియు నియోజకవర్గాల వారీగా అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం జిల్లా,అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వృద్ధిరేటులక్ష్యంగా జిలాల్లోని అసెంబ్లీ నియోజక౯వర్గాలలోను మరియు జిల్లాలోవ్యవసాయం,అనుబంధరంగాలు, పారిశ్రామికాభివృద్ధి, తదితరరంగాలలో సుస్థిరాభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలతో అభివృద్ధిప్రణాళికలు రూపొందించి సమర్పించాలన్నారు. జిల్లాలో విస్తృతంగా లభిస్తున్న వనరులు, ఆహార, ఉద్యానవన రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుఏర్పాటు,జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అనుకూలపరిస్థితులు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. జిల్లా,నియోజకవర్గాల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు సమర్పించవలసి ఉన్నందున ప్రణాళికలను వెంటనే రూపొందించాలని ఆదేశించారు.సమావేశంలో ఇరిగేషన్ ఎస్‌ఈ నాగార్జునరావు, ఏలూరు నగర పాలక సంస్థ కమీషనర్

- తరువాయి 2లో..

## బాధిత కుటుంబాలకు ఎల్‌ఓసి
# అందజేసిన మంత్రి పార్థసారథి

**- గంటల వ్యవధిలోనే మెరుగైన వైద్యం కోసం రూ.3,20లక్షల మంజూరు**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ఆపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరపల్లి మండలం కొత్త ఈదర గ్రామానికి చెందిన డి,రామారావు కుటుంబానికి రూ.1లక్ష ,చాట్రాయి మండలం పోతన పల్లి గ్రామానికిచెందినడి,సావిత్రి, కుటుంబానికి,రూ,70వేల, కామవరపు కోట గ్రామానికి చెందిన కె, వీరయ్య కుటుంబానికి రూ,1.50 లక్ష,చొప్పున మొత్తం రూ,3,20,లక్ష ఎల్‌ఓసి, పత్రాలు అందించిన మంత్రి కొలుసు పార్థసారథి.పలు ప్రాంతాలకు

- తరువాయి 2లో..



# రూ.65 లక్షల టాయ్ కరెన్సీ కేసు నిందితుడి అరెస్టు ..

- కారు,బంగారు నగలు, వెండి స్పూను స్వాధీనం
- డీఎస్పీ శ్రావణ్ కుమార్,సీఐ విల్సన్, ఎస్సైలు సుధీర్, సుధాకర్ వెల్లడి

**భీమడోలు,మేజర్‌న్యూస్:** ఇటీవల ద్వారకాతిరుమలలో పట్టుబడిన దొంగ నోట్ల ముఠాలో ప్రధాన నిందితుడైన కోడూరి రవితేజను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 65 లక్షల నకిలీ టాయ్ నోట్లతో పాటుగా పెద్ద మొత్తంలో సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం భీమడోలు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి రెండో తేదీన ద్వారకాతిరుమలలో దొంగ నోట్లు మారుస్తున్న ఒక ముఠాను అరెస్ట్ చేసామన్నారు. ఆ ముఠాలో ప్రధాన నిందితుడైన కోడూరి రవితేజ పరారీలో ఉన్నాడని, అప్పటినుంచి అతని కోసం ముమ్మురంగా దర్యాప్తు చేసి అరెస్ట్

- తరువాయి 2లో..

## మరొకరికి చూపునిచ్చేందుకు
# నేత్రదానం

**- సూర్యారావు నేత్రాలు సేకరించిన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్‌లు**





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన వీరమల్ల సూర్యారావు శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మరొకరికి చూపునిచ్చేందుకు సూర్యారావు నేత్రాలను దానం ఇచ్చేందుకు భార్య వీరమ్మ,కుమారులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఒప్పుకున్నారు. దీంతో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు సూర్యారావు నేత్రాలను సేకరించారు. మృతి చెందిన ప్రతి ఒక్కరు నేత్రాలను దానం చేయటానికి ముందుకు రావాలని కోరారు. ఒకరు నేత్రదానం చేయడం ద్వారా 16సంవత్సరాలలోపు నలుగురు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుందని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యాలయం టెక్నీషియన్స్ సుధారాణి, హరికృష్ణ తెలిపారు.

# మీడియా ఛానల్‌పై డిజిపికి ఉపసభాపతి ఫిర్యాదు

ఉండి,మేజర్‌న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతి మీద సాక్షి ఛానల్‌లో అపహాస్య , అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేశారు.అమరావతి వేశ్యల రాజధాని అన్న ఆరోపణలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యానించారు.కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై కేసు నమోదు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. మానవతా విలువలు, జర్నలిజం ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వటమే అవుతుంది అని ధ్వజమెత్తారు.ఐపీసీ సెక్షన్లు 294,354ఎ,500,504,505(2),509 ప్రకారంచర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు డిజిపికి ఫిర్యాదు చేశారు.టెలికాస్ట్ ఫుటేజ్ ఆధారంగా చానల్ పైన, యాంకర్ తోపాటు ఆ వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఛానల్ ఉంది కదా అని చేతులో మైక్ ఉంది కదా అని నోటికి వచ్చిన మాటలు మాట్లాడితే సభ్య సమాజం సహించేది లేదని తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అర్హులేనని వారు మండిపడ్డారు. మహిళల పట్ల అసభ్య పదజాలం తో మాట్లాడిన వారు



ఎవరైనా ఏ స్థాయి వారైనా కఠినంగా శిక్షించాలని. మాతృ స్థానంలో ఉన్న మహిళలపై అసభ్య పదజాలం వాడడం బాధాకరమని ఆయన వాపోయారు.

# ప్రతిభా అవార్డులకు ఎంపికైన ఎస్వికెపి విద్యార్థులు



బాదంపూడి ఆనంద కుమార్



కొండవీటి ఆదిత్య యశస్వి

**పెనుగొండ, మేజర్‌న్యూస్:** మార్చి 2025 లో జరిగిన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో ఎస్వికెపి,పివి జూనియర్ కళాశాల (ఎయిడెడ్) పెనుగొండకి చెందిన బాదంపూడి ఆనంద కుమర్ హెచ్‌యిసి గ్రూపు917 మార్కులు, కొండవీటి ఎస్. జి.ఎస్.ఆర్.ఎన్ ఆదిత్య యశస్వి ఎ అండ్ టి గ్రూపు 987 మార్కులు సాధించి, జనరల్ కేటగిరిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు లకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ అన్నారు.విద్యార్థులను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడినాగిరెడ్డి, సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా.కలిదిండి రామచంద్ర రాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, పాలకవర్గ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## మహిళలను కించపరుస్తున్న వైసిపి విధానాలను వ్యతిరేకించండి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలని 2014లో సమర్థించిన వైయస్సార్సీపీ పార్టీ, ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యం చేసి,అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర కార్యదర్శి లక్ష్మీ ఇందిర విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణానికి చర్యలు తీసుకుని, నిర్మాణాలను వేగవంతం చేస్తుంటే వైయస్సార్సీపి నాయకులు అమరావతిపై ఉన్న అక్కసును వెళ్ళ గక్కుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి రాష్ట్రంలోని ప్రజలందరికీ తలమానికంగా ఉండేలా నిర్మాణం జరగడానికి సరైన సలహాలు,సూచనలు ఇవ్వకుండా వైయస్సార్సీపి నాయకుడు అధినేత జగన్మోహన్ రెడ్డి భార్య భారతీ రెడ్డికి చెందిన చెందిన సాక్షి టీవీలో ఎడిటర్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించే డిబేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని దేవతల రాజధానిగా పోల్చి చెబుతున్నారని వ్యంగంగా మాట్లాడారని అన్నారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ యావత్తు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా లోకాన్ని కించపరిచేలా డిబేట్ నిర్వహించిన ఎడిటర్ కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరాజుల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిద్దరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లక్ష్మీ ఇందిర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# లక్ష్మీపురం ప్రభుత్వ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

## సిపిఐ ఏలూరు కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లక్ష్మీపురం కాలనీ ముఖ్య నాయకుల సమావేశం మావూరి విజయ అధ్యక్షతన జరిగింది. ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా లక్షలాది మందికి పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెప్పి చాలీ చాలని సెంటు స్థలాన్ని ఏలూరుకి ఏడు కిలోమీటర్ల దూరంలో గ్రామీణ ప్రాంతంలో కాలనీ ఏర్పాటు చేసి చేశారని విమర్శించారు. ఏలూరు నగరంలో జీవనోపాధి కోసం పనిచేసుకొని తిరిగి కాలనీకి అనేక వేరే ప్రయాసలు కూర్చి చేరుకోవాలని సరైన రవాణా సదుపాయాలు గాని లేని గ్రామీణ ప్రాంతంలో కాలనీ ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడ నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చెప్పిన విధంగా సెంటు భూమి ఇచ్చిన పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏరియ సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, మావూరి విజయ తదితరులు ప్రసంగించారు.ఈ సమావేశంలో హేమ,నగేష్, తులసి,సింహాచలం, నరసింహ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి విస్తృతంగా 11 ఏళ్ళ మోడీ పాలన విజయాలు

మొదటిపేజి తరువాయి

ప్రతి గ్రామంలోను మండలంలోను కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈనెల 13 14 15 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్ప సభ ప్రతి మండలాల్లో నిర్వహించాలని,16 17 18 తేదీల్లో నగరాల్లో వీధుల్లో రచ్చబండల వద్ద గ్రామపంచాయతీ కేంద్రాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు తీసుకువెళ్ల వలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ,మాజీ మున్సిపల్ చైర్మన్ ముళ్ళపూడి రేణుక, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, మచిలీపట్నం ఇంచార్జ్ కపర్ది, భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర పాల్గొన్నారు.

## జిల్లా , నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రణాళికలు

మొదటిపేజి తరువాయి

భానుప్రతాప్, జిల్లా సహకార అధికారి ఏ.శ్రీనివాస్, డీఈఓ వెంకట లక్ష్మమ్మ,ఎస్సి కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి.నాగరాణి, డిఎస్ఓ శివరామ మూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడి రవికుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎల్ఓసి అందజేసిన మంత్రి పార్థసారథి

మొదటిపేజి తరువాయి

చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా కేవలం కొన్ని గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.3.20లక్షల రూపాయల ఎల్ఓసిమంజూరుపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడిలాఆదుకొన్నారనిఇలాంటిమంత్రికి జీవితాం తం రుణపడి ఉంటామని తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.

## రూ.65 లక్షల టాయ్ కరెన్సీ కేసు నిందితుడి అరెస్టు ..

మొదటిపేజి తరువాయి

చేసామన్నారు. ఇతను గతంలో పలు కేసులలో ముద్దాయిగా ఉన్నాడని డీఎస్పీ వెల్లడించారు. ఇతని వద్ద నుంచి 65 లక్షల నకిలీ టాయ్ నోట్లు,ఒక కారు, నాలుగు బంగారపు రూపులు , ఉంగరం, రెండు ముక్కు పుడకలు, నల్లపూసల గొలుసు , వెండి స్పూను స్వాధీనం చేసుకున్నట్లుడీఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో భీమడోలు సిఐ యుజె విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, భీమడోలు ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లాలో సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం ఐదుగురు తహసీల్దార్ల ను జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి బదిలీ చేశారు. కొయ్యలగూడెం తహసీల్దార్ కె.చెల్లన్న దొరను ఏలూరు కలెక్టరేట్ లోని కోఆర్డినేషన్ సెక్షన్ కు సూపరిడెంటెంట్‌గా బదిలీ చేశారు. ఏలూరు అర్బన్ స్పెషల్ తహసీల్దార్ (ఏఓఎల్ఆర్)జి విజయకుమార్‌రాజును ఏలూరు రూరల్ తహసీల్దార్‌గా నియమించారు. ఏలూరు కలెక్టరేట్ సూపరింటెండెంట్ పిరవికుమార్ ను స్పెషల్ తహసీల్దార్ (ఏఒఎల్ఆర్) ఏలూరుకు, సూపరింటెండెంట్,మెజిస్ట్రేరియల్ సెక్షన్ కు బదిలీ చేశారు. ఎండి నజీర్ ముల్లాషా సూపరింటెండెంట్ ల్యాండ్ మ్యాటర్స్ సెక్షన్ కలెక్టరేట్ ఏర్పాటులో డిప్యూటీషన్‌పై పనిచేస్తున్న వీరిని లింగపాలెం తహసీల్దార్ గా జీవి శేషగిరి తాహసీల్దార్ ఏలూరు అర్బన్ ను సూపరింటెండెంట్ ల్యాండ్ మ్యాటార్స్ సెక్షన్ కలెక్టరేట్ ఏలూరుకు బదిలీ చేశారు.

# బంగారు గొలుసు దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** : మండలంలోని వైఎస్ పాలెం పంచాయతీ ఆరవ ఆకన వారి మేరకు సంబంధించిన చెన్ను లక్ష్మీ దుర్గ గత నెల 29వ తేదీన భర్త వెంకటేశ్వరరావుతో కలిసి నర్సాపురం ఆసుపత్రికి వెళ్లి వస్తూ ఉండగా ఎదురుగా మోటార్ సైకిల్ పై వచ్చినవ్యక్తి ఆమె మెడలో ఉన్న నల్లపూసల గొలుసు లాక్కుని వెళ్ళిపోయాడు. వైయస్ పాలెం మెయిన్ రోడ్ లో నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళుతూ ఉండగా ఈ ఘటన జరిగింది. ఈ విషయమై నర్సాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు డి.ఎస్.పి శ్రీ వేద పర్యవేక్షణ లో రూరల్ సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ముద్దాయి కోసం గాలించినట్లు రూరల్ ఎస్ఐ వెంకట సురేష్ తెలిపారు. ఈనెల 6వ తేదీ రుస్తుం బాధ లెప్రసీ ఆసుపత్రి సమీపంలో దొంగతనం చేసిన నర్సాపురం పట్టణం కోవెల వీధికి చెందిన చలపక విజయకుమార్ రాజును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతను వద్ద నుండి దొంగిలించిన నల్లపూసల తాడును స్వాధీనం చేసుకున్నామని, శనివారం కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించిన ఎసి ప్రభు కుమార్



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఎక్సైజ్ స్టేషన్ను సందర్శిం చిన జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్, ఏలూరు శాఖ ప్రభు కుమార్ పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ను శనివారం సందర్శించారు. ప్రొహిబిషన్ ,ఎక్సైజ్స్టేషన్ స్టేషన్ రికార్డులు పరిశీలించి సిబంది పనితీరు సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎక్సైజ్ స్టేషను ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.

## దగ్గులూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మండలంలో దగ్గులూరు గ్రామం నందు గల మదీనా పౌండేషన్ మస్జీద్ నందు శనివారం బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలను చేసారు, ఆల్ మదీనా పౌండేషన్ అధ్యక్షులు హాజీ షేక్ ధరం మదీనా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు, భోజన ఏర్పాట్లను గావించారు, ఈ కార్యక్రమంలో షేక్ కొండషరీఫ్, షేక్ శిలార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆగడాలంక సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ నిలిపివేత

**భీమడోలు,మేజర్న్యూస్ :** భీమడోలు సెక్షన్ పరిధిలోని 33 కెవి భీమడోలు, గుండుగోలను, ఆగడాలంక సబ్–స్టేషన్ పరిధిలోని మొక్కలు కటింగ్ ,సబ్ స్టేషన్ మరమ్మతులు చేయుటవలన ఈ క్రింది పరిధిలోని ఫీడర్లకు 11 కెవి గుండుగోలను, ఇండస్ట్రియల్, నాగహనుమాన ఇండస్ట్రియల్, సూరప్ప గూడెం అగ్రికల్చరల్, పోలాసనీపల్లి అగ్రికల్చరల్ ,సూరప్ప గూడెం హెడ్ క్వార్టర్ ఫీడర్లకు, కోరుకొల్లు, గుండుగోలను,రత్నపురం,ఆగడాలంక ఫీడర్లకు ఈ నెల 8వ తేదీ ఉదయం 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.కనుక భీమడోలు, పోలాసనీపల్లి, సూర్యప్పగూడెం, పాతూరు, దిగిలు పాటిదిబ్బ కోరుకొల్లు, గుండుగోలను, రత్నపురం, ఆగడాలంక గ్రామములకు సరఫరా అంతరాయము కలుగును.కనుక వినియోగదారులు సహకరించాలని అంబేద్కర్ కోరారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలంలోని యలమంచిలి గ్రామంలోని స్థానిక యలమంచిలి సెంటర్లో ఉన్న ఇమామ్ నందు శుక్రవారం బక్రీద్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచే ఇమామ్ (మసీదు)లో అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ (ప్రార్థన)లు (నిర్వహించారు. దొడ్డిపట్ల మసీదుకు సంబంధించిన భక్తులంతా యలమంచిలి మండల కేంద్రమైన ఇమామ్ లోనే నమాజ్లు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ అధ్యక్షులుషేక్ బాబ్జి ఉపాధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ షేక్ షాజహాన్, షేక్ వల్లిసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## 'గన్ని 'కి శుభాకాంక్షలు తెలిపిన విప్ నాయకర్



**ఏలూరు/నరసాపురం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ ( ఆప్కాబ్ )చైర్మన్గా నియమితులైన గన్ని వీరాంజనేయులును శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరులోని ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకర్ వెంట పలువురు జనసేన నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# పలు మసీద్లలో ప్రత్యేక బక్రీద్ పర్వదిన ప్రార్ధనలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి ఆగిరిపల్లి, శోభనపురం,ఈదర, నెక్కలం గొల్లగూడెం, సురవరం గ్రామ ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి ఈద్గాపై ఆగిరిపల్లి ముస్లిం సోదరులు స్థానిక ఇమామ్ ఆధ్వర్యంలోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం (అబ్రహాము) గొప్ప త్యాగాన్ని స్మరిస్తూ జరుపుకుంటారని,అల్లాహ్ ఆదేశానుసారం, ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్ (ఇష్మాయెల్) ను బలి ఇవ్వడానికి సిద్ధపడతాడని,అయితే ఇబ్రహీం యొక్క అపారమైన విశ్వాసాన్ని, భక్తిని చూసిన అల్లాహ్, ఇస్మాయిల్ స్థానంలో ఒక గొర్రెను బలిదానం చేయమని ఆదేశిస్తాడని,ఈ సంఘటన దేవుని పట్ల అపరిమితమైన విశ్వాసం, విధేయత, త్యాగ భావనను సూచిస్తుంద నితెలిపారు. ఈ ప్రార్ధనాలలో సంఘం అధ్యక్షులు షేక్ చాన్ బాషా,ఎస్ ఎస్ బాబు,షేక్ ఇలియాజ్,ఎస్ రషీద్ బాబు,నాగులు,గఫుర్,జిలాని తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్తో విద్యా శాఖ ఎడి వెంకటప్పయ్య భేటీ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్–2 గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటప్పయ్య శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల అమలును పర్యవేక్షిస్తానని వెంకటప్పయ్య కలెక్టర్ కు తెలియజేసారు. డీఈఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏపి సి పంకజ్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఏప్రిల్ నెల 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు ఎంతో ఆహ్లాదాన్ని నింపింది. ముదినేపల్లి తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ముగింపు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాటలు,పద్యాలు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో విజేతలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు, ధృవీకరణ పత్రాలు ప్రతిరోజు హాజరైన విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి,సిబ్బంది పాల్గొన్నారు.

## 8న ఏఐటీయూసి మహాసభ విజయ వంతం చేయండి




**వేలేరుపాడు,మేజర్న్యూస్ :** మండలంలోని బుర్రతోగు గ్రామంలో ఏఐటీయూసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 8న కన్నాయిగుట్ట గ్రామంలో ఏఐటీయూసీ మండల మహాసభ నిర్వహిం చనునట్లు తెలిపారు. మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు పాల్గొంటా ఉన్నారని అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్స్ కారు డ్రైవర్లు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐటియుసి అంగన్వాడి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కౌలూరి సైదా ఏఐటీయూసీ అంగన్వాడి మండల కార్యదర్శి చందా రమాదేవి సరియం విమల కారటం పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



**– పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపై కూడా కేసులు : ఎస్ఐ**

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** టి.నర్సాపురం సెంటర్లో శనివారం ఎస్ఐ జయ బాబు వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్ ,హెల్మెట్ లేని వారికి కౌన్సిలింగ్ ఇస్తూ జరిమానాలు విధించారు. జయ బాబు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పిల్లలపై గారాబంతో తల్లిదండ్రులు చేసే పెద్ద తప్పు ఏమిటంటే మైనర్లకు కూడా బండి ఇచ్చి పంపిస్తున్నారు అది చాలా నేరం అన్నారు. పిల్లలకు మోటార్ వాహనాలు ఇవ్వద్దని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు కూడా నిబంధనలు పాటించకుండా ఓవర్ లోడ్ తో వెళ్ళటం మా దృష్టికి వచ్చిందని,అంతేకాకుండా పెద్దగా టేప్ రికార్డు సౌండ్ పెట్టుకొని మట్టి ట్రాక్టర్లు అతివేగంగా వెళ్లడం స్థానికులు తమ దృష్టి తీసుకువచ్చారని తెలిపారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకి వాహనాలు ఇవ్వద్దని అలా ఇవ్వటం వల్ల వాహనాలు నడిపే వారిపై కాకుండా తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## రాత్రి,పగలు తేడా లేకుండా చెలరేగిపోతున్న

# పోకిరి మూకలు..?

**– 5 ఎకరాల వరి గడ్డి వాము దగ్ధం : 80 వేలు ఆస్తి నష్టం**



**కైకలూరు,మేజర్న్యూస్ :** పంట పొలాల్లో రాత్రి పగలు తేడా లేకుండా పొలాల మధ్య పేకాట, మద్యం,చిత్తులాటలతో చెలరేగి పోతున్న పోకిరి మూకలు. సమీపంలో ఉన్న బ్రాందీ షాపు దీనికి కారణం అంటున్నారు రైతు. 80 వేలు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన చెందారు. కైకలూరు మండలం ఆనందరావుపేట గ్రామం వెళ్లే మార్గమధ్యంలో ఉన్న వింజరం గ్రామానికి చెందిన కడవకొల్లు సూర్య సత్యనారాయణకు చెందిన 5 ఎకరాల గడ్డివాము శుక్రవారం రాత్రి కాలి బూడిద అయింది. గ్రామం చివర ఉండడంవల్ల రాత్రి వేళలో ఎవరు చూడకపోవడంతో ఆస్తి నష్టం జరిగింది. దీంతో చేసేది ఏమీ లేక ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతు లబోదిబోమంటున్నాడు. సమీపంలో ఉన్న మద్యం దుకాణంలో సిట్టింగ్ సౌకర్యం ఉండడంతో పోకిరి మూకలు చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చి అర్ధరాత్రి వరకు పంట పొలాల్లో ఉన్న దిబ్బలపై సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని, మద్యం సేవిస్తున్నారు. ఏమిటని ప్రశ్నిస్తే వారిపై దాడికి తెగబడుతున్నారని రైతు వాపోతున్నాడు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంట పొలాల్లో మద్యం జూదం చిత్తులాట వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటారని, అదేవిధంగా నష్టపోయిన రైతుకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మద్యం సేవించిన సీసాల వల్ల రేపు ఉదుపుల సమయంలో పనులు చేసే మహిళలకు గాజు సీసాల వల్ల ఎలాంటి ప్రాణహాని గాయాలపాలు కాకుండా, అధికారులు చర్యలు చేపట్టాలని సమీపంలోని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా రాత్రివేళ ఏడు గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు రహదారి వెంబడి ఉన్న వంతెనలు, పంట పొలాల్లో మద్యం సేవించకుండా గస్తీ నిర్వహించేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన



**కుకునూర్,మేజర్ న్యూస్ :** మండలానికి మంజూరు చేసిన వాటర్ ట్యాంకులు ఊటబోరు, రావికుంట వంజె వారి గుంపు. బర్లమడుగు .పుల్లప్పగూడెం. కమ్మరగూడెం. నడిగూడెం గ్రామాలకి ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిని కూటమి నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం కాలంలో అభివృద్ధి కార్యక్రమాలుచేస్తూ, దాదాపూ 7వాటర్ ట్యాంక్లు 2.33కోట్ల రూపాయల మంజూరు చేసి అభివృద్ధికి పాటుబడిన కూటమి ప్రభూత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని నాయకులు తెలిపారు..గతం కన్నా ఎక్కువ అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే కుకునూర్ మండలంలోపలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. మునుముందు మండలాన్ని అభివృద్ధిబాటలో పెడతామని కూటమి నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు,సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, చుంచుసత్యనారాయణ,పిచ్చుక రాజు, బొల్లు కృష్ణ,కంటే ప్రసాద్,సర్పంచ్ రామకృష్ణ,జనసేన మండల అధ్యక్షుడుములిశెట్టియూగందర్,మండల ఉపాధ్యక్షుడు మొదుంపరపువెంకన్నాబాబు,చల్ల కోటి,ఆవుల శ్రీను, మేడిపల్లి వీరబాబు,తుర్సం నర్సింహారావు, కొండపల్లి శ్రీను,నవీన్,మధు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ శారద విద్యార్థుల హవా












**నూజివీడు, మేజర్న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫలితాలలో నూజివీడు నుండి శ్రీ శారద జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఎంపీసీ గ్రూపు నందు 465 మార్కులతో 5గురు విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలు శనివారం విడుదల చేశారు. కళాశాలకు చెందిన సాగి వర్షిత, తుమ్మ మౌనిక, యనమదల తన్మయి, ఉప్పు గాయత్రి, పండ్రంగి సాహితీ ప్రియాంక 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి డివిజన్ ఫస్ట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ కే శంకర రావు తెలిపారు. అలాగే బైపీసీ గ్రూప్ నందు 440 మార్కులకు గాను పంబా లాలిత్య435 మార్కులతో డివిజన్ ఫస్ట్, సత్యాల హాసిని దేవి 433 మార్కులతో డివిజన్ థర్డ్ తో పాటుగా సీఇసీ గ్రూపు నందు జూనియర్ ఇంటర్ ఫలితాలలో 500 మార్కులకు గాను షేక్ రిజ్వానా 480 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు, డి పల్లవి471 మార్కులతో డివిజన్ సెకండ్, గుణగంటి గౌతమి468 మార్కులతో డివిజన్ థర్డ్ సాధించినట్లు నూజివీడు శ్రీ శారదా విద్యా సంస్థల చైర్మన్ కె .శంకరరావు వివరించారు.ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందానికి, ఫలితాలు సాధించినవిద్యార్థులను శంకర రావు అభినందనలు తెలిపారు.

# మంచినీటి పథకాలకు భూమి పూజ



**వేలేరుపాడు,మేజర్న్యూస్ :** రామవరం,మేడే పల్లి గ్రామ పంచాయితీల పరిధిలోనూతనంగానిర్మించే మంచినీటి పథకాలకు శనివారం భూమి పూజ చేపట్టారు.పోలవరం యంఎల్ఏ బాలరాజుకృషితో అల్లూరినగర్,ఇప్పల గుంపు, మల్లారం,చెరువు గొల్లగూడెం,తెల్ల పల్లి గ్రామాలలో వాటర్ ట్యాంక్ల నిర్మాణం చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించ నున్నట్లు ఎన్డీయే కూటమి నాయకులు తెలిపారు.ఒక్కొక్క మంచినీటి పథకం 25 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి గుజ్జారామలక్ష్మి, ఎంపిపి వాళ్ళలక్ష్మి దేవి,సర్పంచ్ పిట్టా ప్రసాద్,ఎంపిడిఓ శ్రీహరి,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్,ఎన్డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థితిలో

# కోడూరు కల్వర్టు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** దశాబ్దాల నాటి కల్వర్టు శిదిలావస్థలో ప్రమాద భరితంగా మారింది. ముదినేపల్లి మండలం కోడూరు క్రాస్ రోడ్డు గ్రామానికి వెళ్లేందుకు ఈ కల్వర్టు వంతెన నుండి వెళ్లాల్సిఉంది. ఈ ప్రాంతాల వ్యవసాయ సాగులో మురుగునీరు వెళ్లేందుకు ఆనాడు తవ్విన మురుగు కాలువ కాలక్రమంలో సమీప రైతులు ఆక్రమణలతో కుదించుకుపోయింది. కల్వర్టు శిథిలం కావడం రైలింగ్లు కూలిపోవడంతో రాత్రి వేళల్లో దీనిపై వెళ్లేవారు, వాహనాలు గుర్తించి జాగ్రత్తగా వెళ్ళకపోతే మురుగు బోదెలో పల్టీలు కొట్టే పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడినుండి సుమారు 3కి.మీ దూరంలో ఆర్అండ్బి రహదారిని పూర్తి స్థాయిలో నిర్మాణంచేసి కల్వర్టును నిర్మించాలని ఈ గ్రామస్తులు , రైతులు కోరుతున్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ లకు వడాలి విద్యార్థినీలు ఎంపిక




**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి జడ్పీ స్కూల్ చెందిన ఇద్దరు విద్యార్థినీలు ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్లకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం వి ప్రభుదాస్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్లో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ లకోసం నిర్వహించిన పరీక్షల్లో వడాలి జడ్పీ పాఠశాలకు చెందిన రాజా దుర్గ సేతుమాధవి,బొల్ల రాణి 8వ తరగతి విద్యార్థినీలకు ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం రూ.10 వేలు ఉపకార వేతనం కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇద్దరు విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం , సిబ్బంది అభినందించారు.

# డ్రగ్స్ నిషేధంపై విస్తృత ప్రచార కార్యక్రమాలు

**- నాషా ముక్త్ భారత్‌లో భాగంగా ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలు**
**- పోలీస్, రెవెన్యూ, మీడియా,న్యాయవాదులు,ఇరిగేషన్,జడ్పీ టీమ్‌ల మధ్య క్రికెట్ పోటీలు**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దటమే లక్ష్యమని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏలూరు ఆశ్రమం మెడికల్ కళాశాల క్రికెట్ మైదానంలో రెండు రోజులు పాటు జరుగుతున్న ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రికెట్ పోటీలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. అనంతరం ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన కలెక్టర్ వెట్రిసెల్వి,జిల్లాఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ క్రీడాకారులను ప్రోత్సహించారు. తొలుత పోటీలో పాల్గొంటున్న ఆరు జట్ల క్రీడాకారులను కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పరిచయం చేసుకున్నారు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించడంతో పాటు మాదక ద్రవ్యాల అమ్మకం,రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని 1972, 14446 టోల్ ఫ్రీ నెంబర్లకు అందించాలన్నారు. ఎస్పీ కె.పి ఎస్.ఎస్.కిషోర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను వివిధ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా చైతన్య పరచాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టామని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మీడియా,రెవెన్యూ జట్ల మధ్య తొలి మ్యాచ్ నిర్వహించగా ,టాస్ గెలిచి రెవెన్యూ టీమ్ ఫీల్డింగ్ ఎంచుకుంది.కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.రామ్ కుమార్,డిఎస్‌డివో బి.శ్రీనివాసరావు, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్,ఎన్జీవో నాయకులు చోడగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే ఆయిల్ పామ్ రైతుల ధర్నాకు సిపిఎం మద్దతు

ఏలూరు,మేజర్ న్యూస్ : 50 శాతం పామాయిల్ దిగుమతులపై సుంకం పెంచి ఆయిల్ ఫామ్ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ 9 తేదీ ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఆయిల్ ఫామ్ రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతి సుంకం 10శాతం తగ్గించడం వలన ఆయిల్ పామ్ గెలల ధరలు తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెదవేగి ఆయిల్ షెడ్ కర్మాగారం ప్రైవేట్ పరం చేయాలని ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల తొమ్మిదో తేదీ ఆయిల్ ఫామ్ రైతులు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న ఆందోళనకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

# యోగాను ప్రజలకు మరింత చేరువ చేయాలి

**- 9వ తేదీన 'యోగాంధ్ర' కార్యక్రమంపై ఏలూరులో ర్యాలీ**
**- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**




ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లాలో యోగాను ప్రజలకు మరింత చేరువ చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు అందించే యోగ మరింత మంది ప్రజలు సద్వినియోగం చేసుకునేలా పెద్దఎత్తున ప్రజలు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 9వ తేదీ ఉదయం 7 గంటలకు ఏలూరులో సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ నుండి ఇన్డోర్ స్టేడియం వరకు యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించాలన్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఈనెల 10వ తేదీన జంగారెడ్డిగూడెంలో మద్ది ఆంజనేయస్వామి గుడి వద్ద, 18వ తేదీన జీలకర్రగూడెంలోని గుంటుపల్లి గుహల వద్ద యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈనెల 13 వతేదీన ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో జిల్లా స్థాయిలో యోగాభ్యాసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు హాజరవుతారని,ఈ కార్యక్రమాలలో ప్రజలుపెద్దఎత్తునబాగస్వాములయ్యేలాఅధికారులు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, జిల్లా సహకార అధికారి ఏ.శ్రీనివాస్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ ఎం. ముక్కంటి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, డిఎస్ఓ శివరామమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడి రవికుమార్, డిఎస్‌డిఓ శ్రీనివాసరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న శేషు,సత్యనారాయణ



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాలతో శనివారం శ్రీనివాసపురంలో రామలక్ష్మి అనే మహిళకు రూ.76,500 చెక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ,మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు సంజీవనిగా పనిచేస్తుందనిది అన్నారు అనేకమందికి ముఖ్యమంత్రి సహాయని ద్వారా ప్రాణాలు నిలబడుతుందని శేషు తెలిపారు చెక్కు పంపిణీ చేసిన వారిలో మండల రైతు అధ్యక్షుడు ఎల్కే ప్రసాదరావు గ్రామ కార్యదర్శి తడికల దావీదు మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వరరావు కొటారు ప్రసాద్ వీరమల్ల దేవి వరప్రసాద్ కనికోళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని. స్థానిక పడమరవీధి పాలతూము సెంటర్లో ఉన్న మదీనా మసీద్‌లో శనివారం ఉదయం నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం నమాజ్ కు హాజరైన వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏలూరు నగరపాలకు సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు

### మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్:** మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ అని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తూరులోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.కొత్తూరులోని ఈద్గాలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజ్ లో పాల్గొని, అల్లాకు ప్రార్ధనలు చేశారు. ఈద్గా ఖాజీ షేక్ హుస్సేన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అల్లా సందేశం ఇచ్చారు.నమాజ్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, త్యాగం,సహనం,దానగుణం, సోదర భావం, శాంతి సామరస్యాలను బక్రీద్ పెంపొంది స్తుందని పేర్కొన్నారు. అందరూ కలసిమెలసి పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే ఈద్గాలో గోడ నిర్మాణం విషయాన్ని ముస్లిం సోదరులు తన దృష్టికి తీసుకొచ్చారని,గోడ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏఎంసీ ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం ప్రధానంగా కటకంశెట్టి కృషి





**- కరప నీటి సంఘం డిసి చైర్మన్ పుణ్యమంతుల**


కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాలు ప్రాధాన్యంగా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కృషి చేస్తున్నారని కరప నీటి సంఘం డిసి చైర్మన్ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకుని కాకినాడ రూరల్ నియోజకవర్గం లో నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి ఆధ్వర్యంలో తలపెట్టిన కంటివైద్య శిభిరాలు కొనసాగుతున్నాయి. శనివారం కరప మండలం వేములవాడ గ్రామంలో కటకంశెట్టి బాబి ఆదేశాలమేరకు ప్రజలకొరకు ఉచిత కంటివైద్య శిభిరం నిర్వహించారు. ఈ కంటివైద్య శిభిరంలో సుమారు 200 మంది పరీక్షలు చేయించుకోగా అందులో 50 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. ఈ సందర్భంగా కరప నీటి సంఘం డిసి చైర్మన్ పుణ్యమంతుల గంగ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాలు ప్రాధాన్యంగా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కృషి చేస్తున్నారని, ఈ మేరకు కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నియోజకవర్గంలో గ్రామగ్రామాన కంటి వైద్య శిభిరాలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. కటకంశెట్టి బాబి నియోజకవర్గంలోని ప్రతిఒక్కరినీ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి అండగా నిలవడం జరుగుతుందని, ప్రస్తుతం బాబి వంటి నాయకుడి నాయకత్వం నియోజకవర్గానికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క నాగేశ్వరరావు, మీసాల రాంబాబు, అప్పనపల్లి వెంకటనారాయణ, వాసంశెట్టి నారాయుడు, వాసంశెట్టి త్రిమూర్తులు, పింకీ ప్రసాద్, నక్క వీరన్న, ఎర్ర నీటి సుబ్రహ్మణ్యం, గుబ్బల భాస్కర రావు, చోడిశెట్టి కృష్ణ, పెంటపాటి చక్రం, మార్కండేయులు, సవరపు సత్తిబాబు, తోట కృష్ణ, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఇంటర్ బెటర్‌మెంట్ ఫలితాలలో

# ఆదిత్య విద్యార్థుల జయకేతనం




కాకినాడ, మేజర్ న్యూస్ : ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ప్రథమ సంవత్సరం బెటర్‌మెంట్ ఫలితాలలో ఆదిత్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలతోపాటు అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించారు.జూనియర్ ఇంటర్ లో ఎంపిసి విభాగంలో పి.హన్సిని, ఎన్.కె. మహీధర్, ఆర్.బి.ఎస్. శ్రీనివాస్, ఆర్. మాధవి, 470 మార్కులకుగాను 466 మార్కులను పన్నెండు మంది, సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని దక్కించుకొన్నారు. అదే విధంగా 465 మార్కులను యాభై నాలుగు, 464 మార్కులను డెబ్భై తొమ్మిది మంది విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో బి.సువర్ణ కుమారి, ఎ.నవ్యశ్రీ, 440 మార్కులకుగాను 436 మార్కులను ఇద్దరు సాధించారు. అదేవిధంగా 435 మార్కులను తొమ్మిది, 434 మార్కులను ఏడుగురు, 433 మార్కులను ఎనిమిది మంది సాధించారు. ఎంఇసి విభాగంలో జి.గ్రీష్మ సాయి ప్రవీణ, 500 మార్కులకుగాను 493 మార్కులు ఒక్కరు, 492 మార్కులు ఇద్దరు, 491 మార్కులు ఇద్దరు, 490 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారు. సిఇసి విభాగంలో జి.నాగ మనోజ్ఞ, 500 మార్కులకుగాను 491 మార్కులు ఒక్కరు, 483 మార్కులు ఒక్కరు, విద్యార్థులు సాధించారు.

ఇంటర్ ఫలితాలలో ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ఎన్.శేషారెడ్డి అభినందనలందించారు. విజేతలు విద్యారంగంలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనపరుస్తూ జీవితంలో ఉన్నతస్థానాన్ని అధిరోహించాలని ఆశిస్తూ ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ శ్రీఎన్.కె.దీపరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీఎన్.సతీష్‌రెడ్డి, జూనియర్ కాలేజెస్ కోర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, డైరక్టర్లు ఎస్.వి.రాఘవ రెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, ఐ.ఐ.టి ప్రిన్సిపాల్ జె.మెయినా మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక గ్రేడ్లను సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## ఆత్రేయపురంలో పేకాట శిబిరంపై దాడి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులు పట్టుకుని వారి వద్ద నుండి 3400 రూపాయలు నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్సై ఎం.అశోక్ తెలిపారు.

## 180 లీటర్లు నాటు సారా పట్టివేత - ఇరువురి అరెస్ట్



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో నాటు సారా బట్టీలపై దాడులు చేసి, 180లీటర్లు నాటు సారా పట్టుకుని, ఇరువురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ అధికారులు శనివారం తెలిపారు. డిప్యూటీ కమిషనర్ విశాఖపట్నం వారి ఆదేశాలు మేరకు రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ రాహుల్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఎఇఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఇంద్రజిత్ వారి సిబ్బందితో కలిసి దేవీపట్నం మండలం పాముగండి గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించి 180 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా ఎవరి వద్దనైనా నాటు సారా అమ్మకాలు సాగినా, తయారుచేసినా ఆ సమాచారం ఉంటే 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని కోరారు. ఎవరి వద్దనైనా నాటు సారా ఉంటే చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## కామ్రేడ్ చుక్కన సత్యనారాయణరాజుకు

# సిపిఎం ఘన నివాళి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యమ నేత, ఈపిఎఫ్ పెన్షనర్ల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన కామ్రేడ్ చుక్కన సత్యనారాయణరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఉదయం సుందరయ్య భవన్ సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావుతో పాటు జి.బేబిరాణి, వర్మ, అయితాబత్తుల రామేశ్వరరావుతదితరులు సత్యనారాయణరాజు చిత్రపటానికి పూలమాలలు వేసిజోహార్లుఅర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయుడుగా చేరిన సత్య నారాయణరాజు ఏజెన్సీ ప్రాంతంలో కూడా సేవలు అందించారని, సంఘంలో ఏ బాధ్యతల్లో ఉన్నా అంకితభావంతో పనిచేసారని కొనియాడారు. సత్యనారాయణరాజు తన కోసం కాకుండా సమాజ సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసారన్నారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ అయినప్పటికీ అత్యంత నిరాడంబరంగా నడుచుకున్నారని తెలిపారు. స్వతహాగా కళకారుడైన సత్యనారాయణరాజు క్రమశిక్షణ లో ముందుపీఠిన నిలిచారని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ను జిల్లాలో స్థాపించి విస్తరించడానికి విశేషమైన కృషి చేసారన్నారు. యు. సత్యనారాయణ మాట్లాడుతూ ఈపిఎఫ్ పెన్షనర్లకు ప్రభుత్వ నుండి రావాల్సిన సౌకర్యాలు సాధించడంలో, పెన్షన్ పెంపుదలకు విరామం లేకుండా గల్లీ నుండి ఢిల్లీ వరకు జరిగిన పోరాటాల్లో తనదైన శైలిలో పనిచేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్.రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ నాగాబత్తుల సూర్యనారాయణతో పాటు కె.వీరబాబు, చంద్రమళ్ల పద్మ, సిహెచ్. సతీష్, ఎం.హరనాథ్,కరణం విశ్వనాథం, రొంగల ఈశ్వరరావు, సిహెచ్.వి. రమణ, టి.రాజా, పి.రామకృష్ణ, కె.సత్యనారాయణ, రాణి, పద్మ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మేడిశెట్టి వెంకటరమణ వందన సమర్పణ చేశారు.

# వాడపల్లి వెంకన్న ఆలయం... భక్తజన సందోహం






**- ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్**

**- ఇబ్బందులు పడ్డ భక్తులు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లిలో వేంచేసి ఉన్న చందన స్వరూపుడైన వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వేలాదిమంది భక్తజనం పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ ఇసుకవేస్తే రాలనంతగా కిక్కిరిసాయి. పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఒక్కసారిగా రాష్ట్ర నలుమూలల నుండి వాహనాలు ఒక్కసారిగా కదలి రావడంతో ప్రధాన మార్గాలన్నీ ట్రాఫిక్ జామ్‌తో విలవిల లాడాయి. వాడపల్లి కొత్త వంతెన వద్ద నుండి ఆలయ చెక్పోస్ట్ వరకు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు ఎటు కదలకుండా అలాగే ఉండిపోయాయి. భక్తులు అష్ట కష్టాలు పడ్డారు. వాహనాలు దిగిపోయి కాలినడకన ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాల్సి వచ్చింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని డిపోల నుండి 100కు పైగా బస్సులు రావడంతో ఎక్కడికి అక్కడ ఇరుక్కుపోయాయి. పార్కింగ్ ప్రదేశంలో కూడా వాహనాలు ఎటూ కదలలేకుండా మొరాయించాయి. విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు ఆయా ప్రదేశాలకు వెళ్లి అతి కష్టం మీద రాకపోకలు పునరుద్ధించారు. భవిష్యత్తులో వంతెన వరకు రోడ్డు విస్తరించకపోతే తరచూ ఇలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీనికి తోడు ఎక్కడికక్కడ ఆలయ పరిసరాలు బొబ్బర్లంక నుండి రావులపాలెం వరకు ఎక్కడికక్కడ ఆక్రమణతో ఉండడంతో రోడ్డు మార్గం కుచించుకుపోయింది. ఇక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు ఎక్కువైపోయాయి. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ఇటీవల ఈ సమస్యను కొంతమంది భక్తులు ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్ వద్ద ప్రస్తావించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కలగజేసుకుని రోడ్డును విస్తరించాలని, అలాగే బొబ్బర్లంక నుండి రావులపాలెం వరకు ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# యోగా తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ,మేజర్‌న్యూస్** : యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా శనివారం కాకినాడ పట్టణం సూర్యకళా మందిరంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వీ.జితేంద్ర, టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏయు రీజియన్ ఏడీ టీ.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా తరగతులను ప్రారంభించారు. యోగా శిక్షకులు జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సీహెచ్. సుధాదేవి, జీ.కృష్ణమోహన్ ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు ఇతర సిబ్బంది చేత వివిధ యోగాసనాలను సాధన చేయించారు. యోగాసనాలు సాధన అనంతరం నిత్యజీవితంలో యోగా యొక్క ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థి లక్ష్ పరిక్ పతాంజలి ఏకపత్రాభినయం, మహిళల బృందం ప్రదర్శించిన స్కిట్, ఇతర సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఎం.ఎన్.ఆర్ విద్యార్థుల విజయ ప్రభంజనం



**అనపర్తి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో అనపర్తి ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీసీ గ్రూపులో కొవ్వూరి మానస 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్ మరియు అనపర్తి నియోజకవర్గం మొదటి ర్యాంక్, బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను ఓగిరెడ్డి జనని శ్రీ 434 మార్కులతో రాష్ట్రస్థాయి నాల్గవ ర్యాంకు మరియు అనపర్తి నియోజకవర్గం మొదటి ర్యాంక్, సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను బి కామేశ్వరి 481 మార్కులు సాధించారని తెలిపారు. ఎంపీసీ గ్రూపులో కె.సంధ్యా - 464, టి.అవినాష్ రెడ్డి - 464, ఎం.దివ్య - 464, వి.హితేంద్ర శ్రీ ధర్మా రెడ్డి - 464, టి.నందిని - 460, వి.స్నేహ లత - 460, ఎస్.సాధ్వి శ్రీ - 457, ఎ.నందిని - 457, పి.అమృత శ్రీ - 456, జి.కృష్ణవేణి - 455, కె.బాల సాయింద్ర రెడ్డి - 453, ఎన్.వైష్ణవి దేవి - 452, ఎస్.బిందు శ్రీ - 452, టి.నరేంద్ర - 450, పి.గోపాల కృష్ణ సాకేత్ - 450, బైపీసీ గ్రూపులో పి.మౌనిక లక్ష్మి - 429, ఎన్.కారుణ - 427, సీఈసీ గ్రూపులో కె.జై రామ్ రెడ్డి - 460 తదితర మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదిగా నిలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామభద్రారెడ్డి మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సోడె రామకృష్ణకు వైద్యం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించిన నారా లోకేష్



**కూనవరం, మేజర్ న్యూస్** : సూచిరేవుల గ్రామానికి చెందిన సోడే రమేష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ ద్వారా వెన్నుముక పక్కటెముకలకు దెబ్బ తగలడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం చేర్పించారు ఇది తెలుసుకున్న కూనవరం మండల టిడిపి సీనియర్ నాయకుడు రంజిత్ కుమార్ నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల రూపాయలను అందజేశారు వెంటనే స్పందించిన నారా లోకేష్ గడేసుల రంజిత్ కుమార్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ పెదిరెడ్ల జనసేనలో చేరిక



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ పెదిరెడ్ల రామకృష్ణ వైసిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధంతాలు, ఆశయాలు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలన నచ్చి పార్టీలోకి రావడం చాలా సంతోషమని, జనసేన పార్టీలో కష్టపడిన ప్రతీ వ్యక్తికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, జనసేన నాయకులు ఓబిలిశెట్టి గణేష్, తమనార లక్ష్మణ దివాకర్, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ మాన్యువల్‌గా జరిపించాలి



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్** : ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి యూనియన్ల కు రాష్ట్ర ఉన్నతాధికారులకు జరిగిన చర్చల్లో భాగంగా సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి మ్యాన్యువల్ గా జరపడానికి ఒప్పుకొని ఇప్పుడు మాన్యువల్ లో జరపటం సాధ్యం కాదని కేవలం వెబ్ ద్వారానే మాత్రమే బదిలీలు జరుపుతామని ఏకపక్షంగా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకొని బలవంతంగా టీచర్స్ చేత వెబ్ ఆప్షన్స్ పెట్టించడం తీవ్రంగా ఖండిస్తూ ఉపాధ్యాయుల ఐక్యవేదిక పిలుపుమేరకు ఈరోజు రాజమహేంద్రవరం రూరల్ మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయం ముందు నిరసన చేపట్టి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ నిర్ణయాన్ని వాయిదా వేసుకోకపోతే రేపు ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు నిరసన చేస్తామని ఇప్పటికైనా తమ నిర్ణయం మార్చుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈవీఎస్ఎస్ఆర్ ప్రసాద్ ,జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్ ,ప్రకాష్ ,పద్మజ, రాజు, ప్రసాద్, జిలానీ తదితరులు హాజరయ్యారు.

